# ప్రెస్టేజి



ఆకాశమంత పందిరి భూదేవంత అరుగు అన్నంత గొప్పగా రంగరంగ వైభవంగా కనకారావింట్లో పెళ్ళి విందు జరుగుతోంది.

కోట్లకి పడగలెత్తిన ప్రముఖ వ్యాపారవేత్త కనకారావు ఏకైక కుమార్తె పెళ్ళి జరిగి సరిగ్గా గంటైంది.

అతిథులు విందు ఆరగిస్తున్నారు.

ఖరీదైన అతిథులతో వీధంతా నిండిపోయిన విమానాల్లాంటి కార్లతో, రకరకాల డిజైన్లతో జిగేల్‌మని వెలిగే ఆరే విద్యుత్ దీపాల తోరణాలతో... ఇంద్ర భవనంలా కళకళ్ళాడిపోతోంది కనకారావు మేడ!

మద గజాల్లా కనకారావు మేడకి అటూఇటూ ఆగిపోయి ఉన్నాయి రకరకాల మోటారు వాహనాలు.

కోట్లకి పడగలెత్తిన ప్రముఖ వ్యాపారవేత్త కనకారావు. దాదాపు అతడి మిత్రులు, బంధువర్గంకూడా కనకారావంత కాకపోయినా ధనవంతుల కోటాకి చెందినవారే.

కనకారావుకి ఒక్కగానొక్క కూతురు.

ముందు వెనక ఎవరూ లేరు.

ఆస్తి... కట్టుకుపోయినంత ఉంది. పది తరాలు కూర్చొని తిన్నా కరగదు.

అందుకే తెల్సున్న ప్రతి ఒక్కడికి పెళ్ళి శుభలేఖ ఇచ్చాడు. తను మళ్ళీ ఇప్పట్లో పెళ్ళి, పేరంటం అంటూ చేసేది ఏముంది అనుకుని పదివేల శుభలేఖలు ప్రింటు వేయించాడు.

ఒకవిధంగా అది అన్నదానం కిందకే వస్తుందన్న ఉద్దేశంతో నగరంలోని సాటి వ్యాపారవేత్తలతోపాటు చిన్న, పెద్ద ఉద్యోగులకి, వ్యాపారస్థులకి ఇంకా చాలా మందికి ఆహ్వానాలు పంపించాడు.

కొందరికి స్వయంగా అందచేశాడు. మరికొందరికి తన బావమరదులచేత పంపించాడు.

ఇంకా కొందరికి పోస్టులో వేశాడు.

రంగరంగ వైభవంగా పెళ్ళి వేడుకలు ఏర్పాటుచేశాడు. నాలుగు మూలలనుంచి కెమేరాలు, వీడియోలు నడుస్తున్నాయి. కనకారావునుంచి పెండ్లి పిలుపు అందటమే గొప్ప.

ఆహ్వానం అందుకున్న ప్రతి ఒక్కరూ శుభలేఖలో అచ్చొత్తినట్టుగా బంధుమిత్ర కుటుంబ సపరివారంగా వచ్చారా అన్నట్లు వచ్చిపోయే జనంతో కిటకిటలాడిపోతోంది కనకారావు ఇంటి ఆవరణ!

పెళ్ళి తంతు ముగియటంతో విందు మొదలైంది.

జిగజిగ మెరిసిపోతూ రవ్వలు, వజ్రాలు పొదిగిన నగలు ధరించిన కనకారావు కూతురు, మహారాజు ఠీవితో ఫుల్‌సూటులోవున్న కనకారావు అల్లుడు మెడలో పెద్దపెద్ద చెమ్కీ గులాబిపూల దండలతో ప్రత్యేకంగా అలంకరించిన కళ్యాణ వేదికమీద ఆసీనులయ్యారు.

ముందు వెనక వీడియోలు పనిచేస్తున్నాయి.

బ్యాక్‌గ్రౌండ్‌లో కాస్త మంద్రస్థాయిలో విదేశీ సంగీతం హమ్మింగ్ చేసినట్లు రిథమిక్‌గా వినిపిస్తోంది.

వాతావరణం అత్యంత ఆహ్లాదంగా ఉంది.

కనకారావు, భార్య సువర్చల దగ్గరుండి స్వయంగా అతిథులందర్నీ పలకరించి విందుకి ఆహ్వానిస్తున్నారు.

ఫైవ్‌స్టార్ హోటల్‌కి ఆర్డరు చెయ్యబడ్డాయి.

తెల్లటి యూనిఫాంలోవున్న సర్వర్స్ వంటలతోపాటు వడ్డనలు చూసుకుంటున్నారు.

కనకారావు మేడచుట్టూ దాదాపు పది ఎకరాల ఖాళీ స్థలం.

ఆ స్థలంలో షామియానాలు వేయించి ఎక్కడిక

# అభిమాన 'ధనం'తో ప్రెస్టేజి గమ్మత్తు...



క్కడ లైట్లు, లౌడ్ స్పీకర్స్, కెమేరాలు ఏర్పాటు వేశారు.

తెల్లటి క్లాత్ పరిచిన పొడవైన భోజనాల బల్లలకి అటుఇటు వరసగా వేసిన కుర్చీల్లో అతిథులు ఆశీను లై నవ్వులు, ఛలోక్తుల మధ్య విందు ఆరగిస్తున్నారు.

నగరంలో ఇంతవరకు అంతటి పెళ్ళి వైభోగం చూడలేదని, అంతటి ఖరీదైన వేడుకలు, విందు నభూతో నభవిష్యతి అంటూ కనకారావుని ప్రశంస లతో, పొగడ్తలతో ముంచెత్తేస్తున్నారు.

ప్రతి బల్లదగ్గర, ప్రతి కుర్చీని కవర్ చెయ్యమని వీడియో గ్రాఫర్‌కి డైరెక్షన్స్ చెప్తూ యథాలాపంగా తల పైకిఎత్తిన కనకారావు ఉలిక్కిపడ్డాడు.

ఎదురుగా కనిపించిన దృశ్యాన్ని చూస్తూ పిడుగు డ్లు పడిపోయినట్లు అలా ప్రతిమలా నిల్చుండిపోయా డు.

ఎ్రర ముఖమల్ కోటుతో చేతిలో పూలగుత్తితో లోపలికి వస్తున్న ఆగంతకుణ్ణి (అతిథిని) చూస్తూ నివ్వెరపోయాడు.

తెల్లగా ఎత్తుగా చాలా అందంగా హుందాగా ఉన్నా డు.

బ్రిల్ క్రీమ్ అడ్వర్‌టైజ్‌మెంట్‌లా నల్లగా, ఒత్తు గా వున్న క్రాపు... ఒంకీలుగా జారి అతడి నుదుటిమీ ద వాలుతోంది. విశాలంగావున్న పెద్దపెద్ద తేనెరంగు కళ్ళు.

అప్పుడే విమానంలో అమెరికానుంచి దిగిన దొర బాబులా ఉన్నాడా వ్యక్తి.

అయితే...

అంతటి అతడి హుందాతనం కాదు కనకారావుని ఆకట్టుకున్నది.

ఆ వ్యక్తి ధరించిన ఎ్రరటి ముఖమల్ కోటు. ఆ కోటుకి ఉన్న పెద్ద సైజు గుండీలు.

**కౌకాని కమల**

అవి గుండీల్లాకాక లైట్ల వెలుగులో వజ్ర వైఢూ ర్యాల్లా ధగధగా మెరిసిపోతూ ఆ పందిరిలో ఉన్న ప్రతి ఒక్కరిని కళ్ళు తిప్పుకోనివ్వనంత కాంతితో ఆకర్షిం చేవిగా ఉన్నాయి.

కనకారావు దృష్టి కొద్దిక్షణాల సేపు ఆ వ్యక్తి ధరిం చిన కోటుమీద, ఆ కోటుకి ఉన్న గుండీల మీద నిలిచిపోయింది.

అంతలోనే స్పృహ తెచ్చుకుని ఉలికిపాటుతో తన కోటుకేసి చూసుకున్నాడు.

నీలం రంగులోవున్న తన ముఖమల్ కోటుకి సరిగ్గా అలాంటి గుండీలే ఉన్నాయి.

కనకారావు ఖంగుతిన్నట్లు అయ్యాడు!

... ఈ నగరం మొత్తంలో తనే పెద్ద వ్యాపారి అనుకున్నాడు ఇన్నాళ్ళూ. తను ధరించే దుస్తుల్లాం టి... ముఖ్యంగా కోటు వేరెవ్వరూ ఇంతవరకు ఆ నగరంలో ధరించగా చూడలేదు.

ముఖ్యంగా ఆ గుండీలు.

అవి చాలా... ఖరీదైనవి.

ప్యారిస్‌నుంచి ప్రత్యేకంగా కుట్టించి ఆ కోట్లని విమానంలో తెప్పించుకుంటాడు.

అతిముఖ్యమైన సందర్భాల్లోనే ఆ కోట్లు ధరిస్తా డు.

ఆగర్భ శ్రీమంతులకికూడా 'అబ్బో' అనిపించే టంతటి గొప్ప విలువైన కోటు అది.

అలా అతి ఖరీదైన గుండీలతోవుండే ఆ ముఖమ ల్ కోట్లు తన ఒక్కడిదగ్గరే అన్ని రంగులూ ఉన్నా యి.

నగరంలో ఇంతవరకూ వేరెవ్వరి దగ్గరా అంతటి విలువైన కోటు లేదు.

కనకారావులాగే అతడి కోటుకి ఒక ప్రత్యేకత ఉంది.

కాని —



## మతిమరుపు

''ఏమేవ్ నా షేవింగ్ సెట్ ఎక్కడా కన్పించదే? '' కేకేసాడు భర్త.
''ముందు కళ్ళు తెరవండి.. అదే కన్పిస్తుంది''.. చెప్పింది భార్య
'' నిజమేనేవ్ కళ్ళు తెరవడం మర్చిపోయా'' అన్నాడు మతిమరుపు భర్త.

ఆర్.కె, విజయవాడ

ఈ ఆగంతకుడెవరోగాని చూడబోతే తనకంటే ధనవంతుడా లేక తనతో సరితూగే ఫాయిలోవాడా అనిపిస్తుంది.

పైగా...

తనునల్లగా ఉంటాడు.

కాని ఈ ఎర్రకోటు వేసుకొన్న వ్యక్తి తెల్లగా దొరబాబులా అందంతో మెరిసిపోతున్నాడు.

అంతటి స్ఫురద్రూపికి ఆ ఎర్రటి కోటు.

దానితో — చిలకముక్కుకి దొండపండులా... ఇంకా అద్భుతంగా మెరిసిపోతున్నాడు ఆ కోటులో.

అంతవరకు నవ్వులు, ఛలోక్తులతో కనకారావు చుట్టూచేరి అతణ్ణి, అతడి ఐశ్వర్యాన్ని పొగుడుతున్న అతడి భజనగణం అంతా ఆ ఎర్రకోటు ఆసామి ఆ హాలులోకి ప్రవేశించడంతో ఒక్కసారి మెరుపు మెరి సి కళ్ళు మిరుమిట్లు గొలిపినట్లయి అంతా అతడికేసి తిరిగారు.

ఆ ఎర్రకోటు వ్యక్తిని చూస్తూ కనకారావు ''ఇత డు ఎవరబ్బా? ఎక్కడా చూసిన జ్ఞాపకంగాని, తను పెళ్ళి శుభలేఖ ఇచ్చినట్లుగాని అనిపించటం లే లేక తన బావమరదులుగాని వాళ్ళ పరిచయస లిస్టులో ఇతడికి శుభలేఖ ఇచ్చారా? ఎవరై వుంట వ్యక్తి...?'' అనుకుంటూ కనకారావు గబగబా జ ల్ని తప్పించుకుంటూ ఆ ఎర్రకోటు వ్యక్తి దగ్గ వచ్చి ''హలో...'' అంటూ ఏదో పలకరించబోయ డు.

కాని —

''సరిగ్గా అదే క్షణంలో నగరంలోని పెట్రోల్ ఒ క్ అసోసియేషన్ చీఫ్ సెక్రటరీ రాంజీ ఆ ఎర్రకో వ్యక్తిని చూసి గుర్తింపుగా నవ్వుతూ రెండు చేతు జోడించి ''హల్లో... సులేమాన్ భాయ్! కైసాహ ఆప్? బొంబాయిసే కబ్ ఆయే... అంటూ పల రించాడు.

ఆ ఎర్రకోటు వ్యక్తి నవ్వుతూ రాంజీకి హిందీ జవాబు చెప్పాడు.

కనకారావు ఆశ్చర్యంతో రాంజీకేసి చూస్తు ''రాంజీ! ఈయనెవరో మీకు తెలుసా? నేను పరి గుర్తుపట్టలేకుండా ఉన్నాను...'' అన్నాడు ఇబ్బం గా.

రాంజీ భళ్ళున నవ్వి —

''ఏంది కనకారావు సాబ్! రావ్‌రావ్! ఒక్క కూతురు పెళ్ళి చేసేసరికి మీకు మతిమరుపుగా వచ్చిందా ఏం సాబ్? ఇతడు ఎవరనుకుంటున్నారు మన నగర డ్రైక్లీనర్స్ అసోసియేషన్ ఎగ్జిక్యూటి సులేమాన్. అసోసియేషన్ ప్రెసిడెంట్ నజీర్ భాయ్ దుబాయ్ వెళ్ళాడుగదా? అందుకని అతడి రిప్రజె టేటివ్‌గా ఇతడు వచ్చాడు. ఇతడి పేరే సులేమా భాయ్. ఎక్కువగా బిజినెస్‌పై బొంబేలోనే ఉంట డు. కాని రెండు నెలల్లుగా ఇక్కడే ఉంటున్న డు...'' అంటూ కనకారావు కోటుకేసి సులేమా కోటుకేసి చూస్తూ గుంభనంగా నవ్వాడు.

అంతే!

ఆ మాటకి షాక్ తగిలినట్లు కనకారావు నల్ల ముఖం మరింత నల్లగా అయ్యింది.

అంతవరకు కళకళ్ళాడిన అతడి వదనం ఫ్ పోయిన బల్బులా మాడిపోయింది. దాంతోపాటే. డ్రైక్లీనర్ దగ్గర మిగిలిపోయిన తన రెండు కోట్ల జ్ఞాపకం రావటమేకాక — తాను ధరించినలాం అతి విలువైన ముఖమల్ కోటే సులేమాన్‌కి ఎక్క డ్నుంచి వచ్చిందోకూడా అర్థం అయింది.

కక్కలేక మింగలేక అన్నట్లు సులేమాన్‌ని చూ స్తూ చెయ్యి జాపి ''హలో'' అనబోయిన కనకారా ఏదో పనివున్నట్లు గబగబా. అక్కడ్నుంచి లోపలి వెళ్ళిపోయాడు.

ధగధగ డైమండ్స్‌లా మెరిసిపోయే గుండీలు న్న ఆ అతి విలువైన నీలం రంగు ముఖమల్ కోట విప్పి స్టాండ్‌మీద గిరవాటేసి బీరువాలోంచి గోధు రంగు కొత్త సిల్కులాల్చి ధరించి కాశ్మీర్ సిల్క్ షాల్ తీసి భుజాలమీద హుందాగా కప్పుకొంటు తిరిగి అతిథుల మధ్యకి వచ్చాడు ద గ్రేట్ ప్రెస్టేజిం స్ బిజినెస్ మాగ్నెట్ కనకారావు! (

